Cover Page

www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

# తొలి తెలుగు స్వతంత్ర కవి - పాల్కురికి సోమనాథుడు

**బి. బాలయ్య**
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు
కాకతీయ ప్రభుత్వ కళాశాల, హనుమకొండ

**వ్యాస సంగ్రహము :**

పాల్కురికి సోమనాథుడు తెలుగు సాహిత్య చరిత్రలో తొలి స్వతంత్ర కవిగా విశిష్ట స్థానాన్ని సంపాదించిన మహాకవి. సంస్కృత పురాణాలను అనుసరించే సంప్రదాయానికి భిన్నంగా చారిత్రక వ్యక్తులను, సమకాలీన సామాజిక జీవితాన్ని, ప్రజా భాషను, దేశీ ఛందస్సులను ఆధారంగా చేసుకొని స్వతంత్ర సాహిత్య సృష్టికి శ్రీకారం చుట్టాడు. బసవపురాణం, పండితారాధ్య చరిత్ర వంటి గ్రంథాల ద్వారా చారిత్రక ఇతివృత్తాలను కావ్యవస్తువులుగా స్వీకరించాడు. ద్విపద కావ్యాలు, శతకాలు, రగడలు, గద్యాలు, ఉదాహరణములు వంటి ప్రక్రియలకు నూతన రూపాన్ని ఇచ్చి తెలుగు సాహిత్య వికాసానికి విశేష కృషి చేశాడు. జానుతెనుగు భాషను ఆదరించి, దేశీ ఛందస్సులకు గౌరవాన్ని కల్పించి, సామాన్యులను కథానాయకులుగా నిలబెట్టి తెలుగు కవిత్వానికి కొత్త దిశను చూపించాడు. ఈ వ్యాసంలో పాల్కురికి సోమనాథుని స్వతంత్ర కవితా దృక్పథం, రచనా వైశిష్ట్యం, భాష, ఛందస్సు, వస్తు స్వీకరణ, పాత్ర చిత్రణ, వర్ణనా నైపుణ్యం మొదలైన అంశాలను విశ్లేషించి, ఆయనను "తొలి తెలుగు స్వతంత్ర కవి"గా ప్రతిష్ఠించిన కారణాలను సమగ్రంగా పరిశీలించబడింది.

**కీలక పదాలు :** స్వతంత్ర కవి, బసవపురాణం, పండితారాధ్య చరిత్ర, దేశీ కవిత్వం, జానుతెనుగు, ద్విపద, శైవ సాహిత్యం, స్వతంత్ర రచనలు, సాహిత్య వికాసం

**ఉపోద్ఘాతము :**

పాల్కురికి సోమనాథుడు శైవ కవిత్రయంలో చివరివాడైనా తనకు పూర్వం సంస్కృత ప్రాకృతాధి భాషలలో ప్రాచుర్యం పొందిన కావ్యాలకు అనువాదాలను, పురాణ పురుషులను కథానాయకులుగా స్వీకరించుటను, రాజస్థానాలకు పండితులకు మాత్రమే పరిమితమైన సంస్కృత సమ్మిళిత తెలుగు భాషను విస్మరించి, చారిత్రక ఘట్టాలను వ్యక్తులను వస్తువులుగా, సామాన్యులను కథానాయకులుగా, ప్రజా భాషను కావ్యానికి అత్యవసరమైనదిగా భావించి కవితా రచనలో స్వతంత్రతను పాటించి మరెందరో తన తదనంతర కవులకు మార్గదర్శిగా నిలిచి నన్నయాదులనధిగమించి తొలి తెలుగు స్వతంత్ర కవిగా కీర్తి గడించారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
www.ijmer.in

పాల్కురికి సోమనాథుని కలం నుండి జాలువారిన సాహిత్యంలో ఇతనిని తొలి తెలుగు స్వతంత్ర కవిగా గుర్తించదగ్గ స్వతంత్ర విభాగాలను ప్రస్తుత పత్రములో వివరించటం జరిగినది. అవి,

1. స్వతంత్ర రచనలు
2. నూతన ప్రక్రియలు
3. వస్తువు
4. భాష
5. ఛందస్సు
6. పాత్ర చిత్రణము
7. వర్ణన

**1. స్వతంత్ర రచనలు :**

పాల్కురికి సోమనాథుడు సంస్కృతాంధ్ర, కర్ణాట భాషలలో శైవమత ప్రచారమే పరమార్థంగా 30 వరకు కృతులు రచించినట్లు ఆధారాలు కలవు. వీరి కృతులను పద్యకృతులు, లఘుకృతులు, ద్విపద కావ్యములుగా విభజింప వచ్చును. ద్విపద ఛందస్సులో రచించిన బసవ పురాణము, పండితారాధ్య చరిత్ర అను గ్రంధములు పూర్తి స్వతంత్ర రచనలుగా చెప్పవచ్చును.

ఆదికవి నన్నయ మొదలుకొని నన్నెచోడుని వరకు గల కవులు సంస్కృతాది సాహిత్యాలలో ప్రసిద్ధిగాంచిన గ్రంథాలను అనువదించడమో, అందలి ప్రముఖులను ఇతివృత్తాలుగా స్వీకరించి విస్తరించి రాయడమో జరిగింది. కానీ సోమనాథుడు దానికి భిన్నంగా చారిత్రక పురుషుల జీవితాలను కథలుగా స్వీకరించి రచనలు చేసి సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.

**1. బసవ పురాణం** : కన్నడ దేశంలో జన్మించి శైవ మతాన్ని స్థాపించి వీరశైవ మతాన్ని మిక్కిలి ప్రచారంలోకి తెచ్చిన బసవేశ్వరుని జీవిత చరిత్రను ఇతివృత్తంగా సోమనాథుడు బసవపురాణం రచించాడు. ద్రావిడ ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర దేశములకు సంబంధించిన సుమారు 75 మంది శివ భక్తుల కథలు ఇందు పొందుపరచబడినవి. బసవడు పురాణ పురుషుడు కాదు. చాళుక్యరాజైన బిజ్జలుని మంత్రిగా మరియు దండనాయకునిగా పనిచేసిన చారిత్రక వ్యక్తి. కావున దీనిని తెలుగులో వెలసిన మొదటి స్వతంత్ర రచనగా పేర్కొనవచ్చును.

**2. పండితారాధ్య చరిత్ర** : "తెలుగు జాతి తొలి విజ్ఞాన సర్వస్వము" గా కీర్తింపబడిన పండితారాధ్య చరిత్ర కూడా స్వతంత్ర గ్రంథమే. శివంశ సంభూతుడగు పండితారాధ్యుని జీవిత చరిత్రతో పాటు మరికొంత మంది శైవ భక్తుల కథలను కూడా చేర్చి కూర్చిన గ్రంథం ఇది. దీనిలో సోమనాథుని భక్త్యావేశము మతోద్రేకము కళ్ళకు కట్టినట్లు చిత్రించబడినది.

Cover Page

www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

**2. నూతన ప్రక్రియలు** :

పాల్కురికి సోమనాథుడు శైవమత సిద్ధాంతాలను, శైవభక్తిని ప్రచారం చేసి శైవేతరులను శివ భక్తులుగా మార్చడానికి సాహిత్యాన్ని ఒక బలమైన సాధనంగా వాడుకున్నారు. తన పూర్వ కవులు అవలంబించిన సాహిత్య ప్రక్రియలు ఇందుకు అనువైనవి కావని భావించి కొత్త ప్రక్రియలను ప్రారంభించారు. బహుళ ప్రాచుర్యం లేని పాత ప్రక్రియలకు స్వల్ప మార్పులు చేసి వాటికి ప్రాణం పోశారు. అవి,

| | | | |
|---|---|---|---|
| 1. ద్విపద కావ్యాలు | 2. శతక సాహిత్యము | 3.గద్యలు | 4. రగడలు |
| 5. ఉదాహరణములు | 6. పంచకము | 7. అష్టకము | 8. స్తవములు |

**1. ద్విపద కావ్యాలు** : బసవ పురాణము, పండితారాధ్య చరిత్ర అనుగ్రంథాలను సోమనాథుడు మార్గ పద్ధతిని కాదని, దేశీ పద్ధతిలో రచించారు. సంస్కృత పద భూయిష్ఠమైన ఆంధ్ర మహాభారతాది రచనలకు ధీటుగా అచ్చమైన తెలుగులో గానయోగ్యమై సామాన్యులను విశేషంగా ఆకర్షించేలా వీటిని రచించారు. కావ్య కళాప్రౌఢి ఛందస్సును బట్టి కాక అల్పాక్షరములలో అనల్పార్థ రచన గావించు కవి దక్షతపై ఆధారపడి ఉంటాయని ఈ కావ్యాలు నిరూపించాయి. ఈ కావ్యాలను ఆశ్వాసాలుగా విభజించి కవి తన విలక్షణతను చాటుకున్నాడు.

**2. శతక సాహిత్యం** : సోమనాథుని మరో సాహిత్య ప్రక్రియ శతకము. వీరు రచించిన వృషాధిప శతకము " బసవా బసవా బసవా వృషాధిపా " అను మకుట నియమమును, 108 చంపకమాల, ఉత్పలమాల పద్యాలతో కూడి సంఖ్యా నియమమును కలిగిన మొట్టమొదటి శతకముగా చెప్పవచ్చును.

**3. గద్యలు** : మాత్రాగణ బద్ధములై ద్విపాద నియమము కలిగియు, కలుగకయున్న రచనలను సోమనాథుడు గద్యలుగా పేర్కొన్నాడు. ఇది స్తుతిపదమైన లఘు కృతి. సంస్కృత భూయిష్ఠమైన ఐదు రకాల గద్యలు వీరు రచించారు.

**4. రగడలు** : ద్విపాద నియమము, కొన్నింటికి మాత్రాగణములు, మరికొన్నింటికీ సూర్య ఇంద్ర గణ బద్ధములై ఆదిప్రాస, అంత్యప్రాస కలిగిన స్తుతి పూర్వకమైన లఘు రచన రగడ.

**5. ఉదాహరణములు** : మార్గ దేశీ కవితా సమ్మేళనముతో కూడిన మాత్రా గణబద్ధమగు పదరచనను, అక్షర గణబద్ధమగు వృత్త రచనను ఉదాహరణముగా చెప్పవచ్చును. ఇది అరువు తెచ్చుకున్న ప్రక్రియ కాదు. దీనికి మార్గదర్శకుడు సోమనాథుడు.

**6. పంచకము** : ఐదు మాలినీ వృత్తములతో రచించిన స్తోత్రమునకు పంచకం అని పేరు.

www.ijmer.in
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

**7. అష్టకములు** : ఎనిమిది పదములతో (మాలిని ) కూడిన స్తోత్రమును అష్టకము అంటారు.

**8. స్తవములు** : సులభ శైలిలో రచింపబడిన లఘు ద్విపద కృతులను స్తవములు అంటారు.

**3. వస్తువు :**

పాల్కురికి సోమనాథుడు సంస్కృత పురాణాల నుండి తన కావ్యాలకు కథా వస్తువులను గ్రహించలేదు. అందుకు భిన్నంగా దేశీయమైన ఇతివృత్తములతో కూడిన స్వతంత్ర గ్రంథములు రచించారు. శైవ మత స్థాపకుడు, బసవేశ్వరుని జీవిత చరిత్ర ఇతివృత్తంగా ' బసవపురాణం ', శివ భక్తుడు కవియగు పండితారాధ్యుని జీవిత చరిత్ర ఇతివృత్తంగా ' పండితారాధ్య చరిత్ర ' అను ద్విపద కావ్యాలను రచించాడు. లోక వ్యవహారములో ప్రసిద్ధిగాంచిన ఎందరో సామాన్య శైవ భక్తుల మహిమాన్విత గాధలను వీటియందు చేర్చి వస్తు స్వీకరణలో ఒక కొత్త మార్గానికి దారులు వేశారు. బెజ్జమహాదేవి, ముద్ద సంగమయ్య, సిరియాలుని కథ, గొడగూచి, ఉడుమూరి కన్నప్ప, కుమ్మర గుండయ్య మొదలగు వ్యక్తుల గాధలను కావ్య వస్తువులుగా స్వీకరించి అపూర్వ కావ్య సృష్టి కావించారు.

**4. భాష :**

పాల్కురికి సోమనాథుడు నన్నెచోడుడు ప్రతిపాదించి, పాటించలేకపోయిన. "జాను తెనుగు" సిద్ధాంతమును పాటించి వ్యాప్తిలోకి తెచ్చాడు. సంస్కృత పద భూయిష్టమైన భాష స్థానములో లోక వ్యవహారములోని అచ్చ తెలుగు మాటలను తన కావ్యాలలో ప్రయోగించాడు. సోమనాథుడు సంస్కృత భాషపై గల వ్యతిరేకతను, తెలుగు భాష అవసరాన్ని దానిపై అతనికి గల అభిమానాన్ని పండితారాధ్య చరిత్రలో క్రింది విధంగా చెప్పుకున్నారు.

"ఆరూఢ గద్యపద్యాది ప్రబంధ
పూరిత సంస్కృత భూయిష్ట రచన
మానుగా సర్వసామాన్యంబుగామి
జానుదెనుగు విశేషము ప్రసన్నతకు"

సోమనాథుడు తన కవితా ప్రవాహమునకు అవరోధము కలిగించు భాషా సాంప్రదాయాలను, వ్యాకరణ నియమాలను ఉల్లంఘించి దుష్ట సంధులు, వైరి సమాసాలు, లింగ వ్యత్యాసాలు మొదలగు వాటిని యథేచ్ఛగా ప్రయోగించి తన నిరంకుషత్వమును చాటుకున్నాడు. భాషా స్వేచ్ఛను కోరుకున్న కవి సోమనాథుడు.

Cover Page
www.ijmer.in
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

**5. ఛందస్సు :**

శివ కవులకు పూర్వం దేశీ ఛందస్సుకు సాహిత్యంలో ఆదరణ లభించలేదు. సంస్కృత పదాలు, సంస్కృత వృత్తాలు మొదలగు లక్షణాలతో వ్యాప్తిలో ఉన్న మార్గ కవిత్వాన్ని దేశీ కవిత్వాభిమానులైన నన్నెచోడుడు మార్గ కవిత్వాన్ని "మార్గ కుమార్గము" అని విమర్శించినాడు. పాల్కురికి సోమనాథుడు మార్గ కవితకు స్వస్తి పలికి అచ్చమైన దేశీ ఛందస్సు ద్విపదకు ప్రాధాన్యత ఇచ్చి బసవపురాణము, పండితారాధ్య చరిత్ర కృతులు రాశారు. "కూర్చెద ద్విపదలు కోర్కి దైవార" అని ప్రకటించుకున్నారు. గేయ రూపమైన ద్విపదకు ప్రాసయతి కూర్చి పద్యత్వమును కల్పించినాడు. పండితారాధ్య చరిత్రలో ద్విపద గూర్చి క్రింది విధముగా చెప్పుకున్నారు.

"ద్విపదాంబురుహముల ధృతి బసవేశు

ద్విపదాంబురుహములతి ప్రీతి బూంతు

సన్నుతి సేయుదు సత్కవులలర

తిన్నని సూక్తుల ద్విపద రచింతు"

ఈ విధంగా దేశీ ఛందస్సు ద్విపదకు పండిత పామర జనాధారణ అర్హత కలిగించటంలో సోమనాథుడు సఫలమయ్యాడు. సోమనాథుడు దేశీ ఛందస్సులో ద్విపద తర్వాత రగడలను ఎక్కువగా అభిమానించాడు. ఇతని ఉదాహరణలు, కళిక, ఉత్కళికలు, గద్య కృతులు కూడా రగడ బేధాలేనని పండితుల అభిప్రాయము.

సోమనాథుడు రచించిన వృషాధిప శతకము మకుట నియమము, సంఖ్యానియమము కలిగిన మొట్టమొదటి శతకముగా చెప్పవచ్చును సీస పద్యములలో తొలిసారిగా "చిన్న మల్లు సీసములు" అను శతకమును రచించారు. సోమనాధుని మొదటి రచన అనుభవ సారము అతని వృత్త కవిత్వ విశిష్టతకు, చిత్ర కవిత్వమునకు దృష్టాంతము. పై విధముగా ఇతడు దేశీ ఛందస్సును ప్రయోగించి వాటి ప్రత్యేకతలను లోకానికి చాటారు.

**6. పాత్ర చిత్రణము :**

పాల్కుడికి సోమనాథుడు తన రచనలలోని పాత్రలను సామాజిక జీవితమునకు సన్నిహితమైనవిగా, మానవ చిత్త ప్రవృత్తులను ప్రతిబింబించేవిగా, యథార్థమైనవిగా, సజీవమైనవిగా చిత్రీకరించారు. ఇతని పాత్రలు ముక్తత్వానికి నిర్మలమగు నిశ్చల భక్తికి చక్కని ఉదాహరణలు.

Cover Page

www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

సోమనాథుడు బెజ్జమహాదేవి, గొడగూచి, కన్నప్ప, ముగ్గ సంగయ్య మొదలగు పాత్రలను గొప్ప పాత్రలుగా తీర్చిదిద్దడం జరిగింది వైవిధ్య భరితమైన పాత్రలను చిత్రించటం, వాటిని అంతే గొప్పగా నడిపించటం అతని ప్రత్యేకత. శివునికి తల్లి లేకపోవడమే అతని కష్టాలకు మూలము అని భావించిన బెజ్జమహాదేవి తనలో ఇట్లు వితర్కించుకున్నది.

"తల్లిగల్గిన నేల తాపసిగానిచ్చు ?

తల్లిగల్గిన నేల తలజడల్గట్టు ?

తల్లియున్న విషంబు ద్రావనేలిచ్చు ?

తల్లియుండిన తోళ్ళు దాల్చనేలిచ్చు ?

తల్లి పుచ్చునే సుతు వల్లకాటికిని ?"

ఇలా మానవ హృదయాలను హత్తుకొను సంఘటనలు, భావోద్వేగం కలిగించు సంభాషణలు ఇతని రచనలలో కోకొల్లలు కలవు. సమాజంలో జన వ్యవహారంలో విశిష్టంగా వ్యాప్తిలో ఉన్న సామెతలు, జాతీయాలు, లోకోక్తులను కవి సందర్భానుసారముగా తమ పాత్రలచేత పలికించాడు.

**"చులకన మరి తలి లేని సుతుడు"**

సోమనాథుడు పై లోకోక్తిని శివునికి అనువర్తింప చేసినాడు. లోకంలో తల్లిలేని పిల్లల దుస్థితిని దేవునికి అపాదించటంలో కవి సహజ రచన శైలి కనిపిస్తుంది.

**7. వర్ణన :**

కవి చెప్పు కథకు సందర్భోచిత వర్ణనలు, సంఘటనా స్థల సహజత్వాన్ని కన్నులకు కట్టినట్లుగా చూపిస్తాయి. చేతనాచేతనా ప్రకృతిని వర్ణించి పాఠకులను మెప్పించే శక్తి కవికి ఉండవలయును. సోమనాథుడికి వర్ణనాచాతుర్యము అధికము. భక్తి తన్మయత్వంతో కవితా మర్మమెరిగిన సోమన చేయు వర్ణనలు సరసముగా, సవిస్తరముగా, సంపూర్ణముగా కన్నులకు కట్టినట్లుగా పాఠకులకు తోచును.

సోమనాథునికి పాత్రల రూపవర్ణన పాఠకుల హృదయ ఫలకమునందు చిత్రించు నేర్పు అధికముగా కలదు. శివుని గొల్లవాని వేశ వర్ణనను, చండాల వేషధారణను బాహ్యాకార రేఖలను చక్కగా వర్ణించినాడు. పాత్రోచితమైన భాషలో వర్ణనలు చేయుట సోమన ప్రత్యేకతగా చెప్పవచ్చును.

International Journal of Multidisciplinary Educational Research
ISSN:2277-7881; Impact Factor :8.017(2023); IC Value:5.16; ISI Value:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(1), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
www.ijmer.in

**ముగింపు :**

పాల్కురికి సోమనాథుడు తన విశిష్ట కవితా లక్షణాలతో ముఖ్యంగా దేశీ కవితా మార్గములో దేశీ ఛందస్సులకు, వస్తువులకు, ప్రక్రియలకు, భాషకు అధిక ప్రాధాన్యత నిచ్చి పండిత పామరుల హృదయాలలో చెరగని ముద్రవేశారు. దేశీ కవితలోని ప్రత్యేకతలను తెలుగు భాషేతర కవులకు రుచి చూపించాడు. తర్వాతి కాలంలో ఎందరో కవులు ఇతని కవితాజాడలో పయనించి దేశీ సాహిత్యోన్నతిని మరింత ఇనుమడింపచేశారు. ఇటువంటి స్వతంత్ర భావాలు కలిగి కొత్త పద్ధతుల ద్వారా తెలుగు సాహిత్యాన్ని ముందుండి నడిపించిన పాల్కురికి సోమనాథుడు నూరుకు నూరు శాతం "తొలి తెలుగు స్వతంత్ర కవి" అని చెప్పవచ్చును.

**ఉపయుక్త గ్రంథ సూచి :**


1. అరుణకుమారి, ముదిగంటి సుజాతారెడ్డి. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాద్: తెలుగు అకాడమీ, 2004.
2. గంగప్ప, ఎస్. తెలుగు సాహిత్య చరిత్ర. తిరుపతి: స్నేహలత పబ్లికేషన్స్, 2005.
3. ద్వానా శాస్త్రి, జి. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాద్: శ్రీనివాస పబ్లికేషన్స్, 2015.
4. నాగయ్య, జి. తెలుగు సాహిత్య సమీక్ష. హైదరాబాద్: నవోదయ పబ్లిషర్స్, 2011.
5. పాల్కురికి సోమనాథుడు. బసవపురాణము. సంపా. బండారు తమ్మయ్య. హైదరాబాద్: తెలుగు విశ్వవిద్యాలయం, 2009.
6. పాల్కురికి సోమనాథుడు. పండితారాధ్య చరిత్ర. సంపా. బండారు తమ్మయ్య. హైదరాబాద్: తెలుగు విశ్వవిద్యాలయం, 2011.
7. పింగళి లక్ష్మీకాంతం. ఆంధ్ర సాహిత్య చరిత్ర. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2010.